గేటు పడితే నరకమే

- 30 నిమిషాల పాటు ట్రాఫిక్ జామ్
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- ఫ్లై ఓవర్ నిర్మించాలని డిమాండ్



గేటు పడటంతో ఇరువైపులా నిలిచిపోయిన వాహనాలు



కారేపల్లి-ఇల్లెందు గేటు మరమ్మతుల దృష్ట్యా వాహనచోదకుల ఇబ్బందులు (ఫైల్)

కారేపల్లి: రైలు వచ్చే ముందు ఒక పావుగంట, రైలు గేటుదాటి వెళ్లి, సిగ్నల్ దాటే వరకు మరో పావుగంట, మొత్తంగా రైల్వే గేటు పడిందంటే చాలు, ఏకంగా అరగంట సేపు ఇరువైపులా వాహనాలు బారులు తీరి ఉండాల్సిందే. ఇక వాహనాల్లో స్కూళ్లకు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగాలకు వెళ్లే ఆఫీసర్లు, వివిధ పనులపై ఖమ్మం, ఇల్లందు పట్టణాలకు వెళ్లే ప్రజల పరిస్థితి వర్ణానాతీతం. ఎప్పుడు రైలు వస్తుందో, ఎప్పుడు గేటు పడుతుందో, ఎప్పుడు గేటు తెరుస్తారో.. అంటూ మండల ప్రజలు బిక్కుబిక్కు మంటూ ప్రయాణిస్తున్నారు. దీంతో గంటల తరబడి ఆలస్యంగా తమ గమ్యస్థానాలను చేరుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఇది మండలంలోని కారేపల్లి-ఇల్లెందు, కారేపల్లి-పేరుపల్లి ప్రధాన రహదారిపై ఉన్న రైల్వేగేట్ల పరిస్థితి.

ఇంటర్నల్ లాక్ సిస్టమ్‌తో తప్పని పాట్లు..

నిత్యం వందల వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే కారేపల్లి-ఇల్లెందు 2కేకే, కారేపల్లి-పేరుపల్లి 1కేకే రైల్వే గేట్లు రైల్వే ఇంటర్నల్ లాక్ సిస్టమ్ (రైల్వే స్టేషన్‌లో కీ సిస్టమ్) కావటంతో.. డోర్నకల్ రైల్వే జంక్షన్ నుంచి వయా కారేపల్లి రైల్వే జంక్షన్ మీదుగా కొత్తగూడెం వైపు, ఇల్లెందు వైపు వెళ్లే రైళ్లు వచ్చేటప్పుడు, పోయేటప్పుడు పావుగంట ముందే ఆయా గేట్లు పడతాయి. అనంతరం రైళ్లు గేట్లు దాటిన తర్వాత రైల్వే స్టేషన్ వద్ద ఉన్న సిగ్నల్ దాటే వరకు గేట్లు తెరుచుకోవు. దీంతో మరోపావు గంట రైలు చివరి బోగి సిగ్నల్ దాటే వరకు, రైల్వే స్టేషన్‌లో స్టేషన్ మాస్టర్ సెన్సార్ కీ వచ్చినప్పుడు, లాక్ ఓపెన్ చేస్తేనే గేటు తెరుచుకునేది. దీంతో వాహనదారులు గంటల తరబడి రైల్వే గేట్ల ముందు బారులు తీరి నిరీక్షించాల్సిన పరిస్థితి.

ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మిస్తేనే..

కారేపల్లి-ఇల్లందు, కారేపల్లి-పేరుపల్లి రైల్వే గేట్లు 100మీటర్ల దూరంలో పక్కపక్కనే ఉండటంతో.. గత కొన్నేళ్ల క్రితం రైల్వే అధికారులు రెండు గేట్లను కలుపుతూ.. వి-షేప్‌లో ఒకే ఫ్లైఓవర్‌ను నిర్మిస్తారని, సర్వే సైతం పూర్తయ్యిందని రైల్వే అధికారులు పేర్కొంటున్నారు. రైల్వే ఫ్లైఓవర్ పోలీసు స్టేషన్ సమీపంలోని కూడలి వద్ద నుంచి ప్రారంభమై.. కారేపల్లి-పేరుపల్లి రైల్వే గేటు మీదుగా వి-షేప్‌లో పేరుపల్లి రోడ్డు వైపు ఒక రహదారి, ఇల్లందు రోడ్డు వైపు మరో రహదారి బ్రిడ్జిని డౌన్ చేసి నిర్మిస్తారని.. స్థానికుల అనుకున్నారు. ఏది ఏమైనా.. రైల్వే ఫ్లైఓవర్ నిర్మించి, ఈ ప్రాంత ప్రజల ఇబ్బందులను రైల్వే అధికారులు తీర్చాలని కోరుతున్నారు.

అరగంట ఆగాల్సిందే..



గేటు పడిందంటే.. అరగంట వాహనాలు ఆగిపోవాల్సిందే. ఇంటర్నల్ లాక్ సిస్టమ్‌తో రైలు బోగీలు సిగ్నల్ దాటే వరకు ఎదురు చూడాల్సి వస్తుంది. వివిధ పనులపై ఇల్లందు, ఖమ్మం వైపు వెళ్లాలంటే.. గేటు కారణంగా అరగంట ఆలస్యంగా వెళ్లాల్సి వస్తుంది. గేటు 20 నిమిషాలకోసారి పడుతుండటంతో ఈ ప్రాంత ప్రజలు తమ ప్రయాణాలకు ఇబ్బంది వాటిల్లుతుంది.

– బాధావత్ బావ్‌సింగ్, వెంకిట్యాతండా

ఫ్లైఓవర్ నిర్మించాలి..



దశాబ్దకాలంగా ఫ్లైఓవర్ మంజూరైందని రైల్వే అధికారులు చెబుతున్నా.. నేటికి నిర్మాణం జరగలేదు. కారేపల్లి-ఇల్లందు, కారేపల్లి-పేరుపల్లి రైల్వే గేట్లు నిత్యం వందలాది వాహనాల రాకపోకలతో రద్దీగా ఉంటుంది. గేటు పడిందంటే చాలు ఇరువైపులా వాహనాలు బారులు తీరుతాయి. ఇప్పటికైనా రైల్వే అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి, రైల్వే ఫ్లైఓవర్ నిర్మాణం చేపడితే బాగుంటుంది.

– నాగుల్ మీరా, కారేపల్లి

రేజర్లలో ఘనంగా కూడారై ఉత్సవం



సత్తుపల్లిరూరల్: రేజర్ల ఆలయంలో కూడారై ఉత్సవంలో పాల్గొన్న భక్తులు

సత్తుపల్లిరూరల్: మండలంలోని రేజర్ల శ్రీసీతా రామచంద్రస్వామి దేవాలయంలో ప్రముఖ ప్రవచన కర్త శ్రీరామాన్ చక్రవర్తుల రామకృష్ణమాచార్య స్వామి ఆధ్వర్యంలో కూడారై ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. 108 గంగాలములతో దివ్య పాయసాన్ని నైవేద్యంగా సమర్పించారు. ధనుర్మాస విశిష్టతను రామకృష్ణమాచార్య వివరించారు. కార్యక్రమంలో ఒగ్గు పుల్లారెడ్డి, గొర్ల శ్రీనివాసరెడ్డి, భీమిరెడ్డి నర్సింహారెడ్డి, వసంతలక్ష్మి, వెంకట్రావిరెడ్డి, బాలకృష్ణారెడ్డి, రాఘవరెడ్డి, కృష్ణస్వామి, బాబురావు, రామారావు పాల్గొన్నారు.

గోదాదేవి అమ్మవారికి సారె..



సత్తుపల్లిటౌన్: గోదాదేవి అమ్మవారి సారె ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు

సత్తుపల్లిటౌన్: ధనుర్మాసం సందర్భంగా శ్రీగోదాదేవి అమ్మవారికి సారె నింపేందుకు పట్టణంలోని గీతామందిరం భక్తబృందం ఆధ్వర్యాన మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించారు. పసుపు, కుంకుమ, చలివిడి, లడ్డూలు సారె సామగ్రితో మహిళలు, శ్రీవేంకటేశ్వర, శ్రీకృష్ణ మాలధారణ భక్తులు గీతాలాపనలు, భజనలు చేసుకుంటూ పాత సెంటర్ నుంచి గీతా మందిరం వరకు ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరునగరి వెంకటనర్సయ్య, కొత్తూరు రాజా, పురుషోత్తం, బాల లీలాకృష్ణ, శారద, సత్యావతి, పుష్పావతి, లీలాజ్యోతి, శ్రీదేవి పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



జమలాపురం ఆలయంలో పూజలు చేస్తున్న పొంగులేటి మాధురి

ఎర్రుపాలెం: మండలంలోని జమలాపురం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో, తక్కెళ్లపాడు గ్రామంలోని శ్రీరాజరాజేశ్వరి అమ్మవారి ఆలయాల్లో ఆదివారం రాష్ట్ర రెవెన్యూ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి మాధురి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఆలయ అధికారులు, అర్చకుడు ఆమెను సాదరంగా ఆహ్వానించి పూజలు జరిపించారు. జమలాపురంలో శ్రీవారి, శ్రీఅలివేలు మంగ, శ్రీపద్మావతి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. శ్రీఅమ్మవార్ల శేషవస్త్రాలను బహుకరించారు. ఈ పూజా కార్యక్రమాల్లో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంబాబు, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్వరరెడ్డి, సొసైటీ చైర్మన్ శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు అప్పారావు, శ్రీనివాసరావు, వెంకటనారాయణ, కృష్ణార్జునరాజు, విజయ, ప్రశాంత్, రామచంద్రారెడ్డి, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే రాందాస్

వైరా: వైరా నియోజకవర్గ పరిధిలోని పలు మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ చేతుల మీదుగా వైరా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. రూ. 9.19 లక్షల విలువైన రూ.26 చెక్కులు అందించారు. వైరా రూరల్‌లో రూ.12,63,000 విలువైన 34 చెక్కులు, కొణిజర్ల మండలంలో రూ.19,82,500 విలువైన 64 చెక్కులు, ఏన్కూరు మండలంలో రూ.16,58,500 విలువైన 49 చెక్కులు, సింగరేణి మండపంలో రూ.12,68 000 విలువైన 42 చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

బోప్పారం గ్రామంలో..

చింతకాని: మండలంలోని బొప్పారం గ్రామంలో లబ్ధిదారులకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతున్న గ్రామానికి చెందిన చిర్ర తిరపమ్మ, వెంకట్రావమ్మ, గునుగుంట్ల విజయ లకు వైద్య ఖర్చుల నిమిత్తం డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క సిఫార్సుతో మంజూరైన రూ.74,500 చెక్కులను అందిచనట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పూర్ణయ్య, కాంగ్రెస్ నాయకులు నాగార్జున్, వెంకటేశ్వర్లు, వీరభద్రం, సుబ్బయ్య, అలీమ్, రామలింగయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌జేకేఎం కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకలు



సత్యనారాయణరెడ్డి దంపతులను సత్కరిస్తున్న పూర్వ విద్యార్థులు

ఎర్రుపాలెం: మండలకేంద్రంలోని సర్దార్ జమలాపురపు కేశవరావు మెమోరియల్ జూనియర్ కళాశాలలో ఆదివారం కళాశాల సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎస్‌జేకేఎం కళాశాల అధినేత దండెం సత్యనారాయణరెడ్డి-అలివేలు దంపతులను పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు గజమాలతో, శాలువలతో ఘనంగా సత్కరించారు. అదే విదంగా పలువురు గురువులను సన్మానించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వర రెడ్డి, రిటైర్డ్ ప్రొపెసర్ నర్సింహారావు, ప్రొఫెసర్ యాదవరెడ్డి, అసిస్టెంట్ ప్రొఫసర్ సాంబశివరావు, కళాశాల వ్యవస్థాపక సభ్యులు రంగారావు, కల్యాణ్‌శర్మ, చంద్రశేఖర్, ప్రిన్సిపాల్స్ గోపాలకిషన్ రావు, సౌజన్య, మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు శ్యామ్‌ప్రసాద్, నాగేశ్వరరావు, రమేష్, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొంగులేటిని కలిసిన స్నేహితులు



స్నేహితులతో మంత్రి పొంగులేటి

కల్లూరు: రాష్ట్ర రెవెన్యూశాఖ, గృహ నిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఆదివారం కల్లూరులో చదివిన ఇంటర్మీడియట్ క్లాస్‌మేట్స్ నారాయణపురం స్వగృహంలో కలుసుకుని సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. హౌసింగ్ సొసైటీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బొగ్గుల వెంకట్రామి రెడ్డి, భద్రాద్రి జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు, ఎంపీఐ సంగం వెంకటపుల్లయ్య, శ్రీనివాసరావు, అమీరుద్దీన్, నాగేంద్రబాబు, ఉస్మాన్ బేగ్, సుందర్‌రావు, శ్రీను, గోపాల్, కేవీ చారి, రాము పాల్గొన్నారు.

బస్టాండ్‌లో రద్దీ..



సత్తుపల్లిటౌన్: సంక్రాంతికి సొంతూళ్లకు చేరుకునేందుకు దూరప్రాంతాల నుంచి వచ్చిన ప్రయాణికులతో సత్తుపల్లి బస్టాండ్ కిటకిటలాడింది. ఆదివారం తెల్లవారుజాము నుంచే బస్టాండ్ ప్రయాణికులతో రద్దీగా మారింది. చాలా ప్రాంతాలకు బస్సుల కొరతతో పడిగాపులు కాయాల్సి వచ్చింది. ఒక్కో బస్సులో వంద మందికి పైగా ప్రయాణించారు.

ఎంపీ ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

ఏఐసీసీ అగ్రనేత, ఎంపీ ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలు, పలుచోట్ల ఆదివారం ఆపార్టీ కార్యకర్తలు, నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



సత్తుపల్లిరూరల్: కేక్‌కట్ చేస్తున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సత్తుపల్లి కాకతీయ డిగ్రీ కళాశాలలో..



కళాశాలలో కలుసుకున్న పూర్వ విద్యార్థులు

సత్తుపల్లి: సత్తుపల్లి కాకతీయ డిగ్రీ కళాశాల 2009-12 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం సత్తుపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరినొకరు పలకరించుకొని అలనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కూసంపూడి మధు, చైర్మన్ వీరారెడ్డి, జి.శ్రీనివాసరావు, ప్రవీణ్‌రెడ్డి, సీహెచ్ సుబ్బారావు, ప్రభాకర్‌రావు, ఎండి.సలీం, పి.వెంకట్రావ్, విద్యార్థులు పాల్గొన్నారు.

తల్లాడ, పినపాక జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో..



తల్లాడ పాఠశాలలో..

తల్లాడ: తల్లాడ జిల్లా పరిషత్‌లో 2000-01 సంవత్సరం, పినపాక పాఠశాలలో 1993-94 సంవత్సరాల్లో చదివిన పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. వారి గురువులను సన్మానించి, సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భగా సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో తల్లాడ, పినపాక పాఠశాలల హెచ్‌ఎంలు హేమలత, పొన్నం నరసింహారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అడసర్లపాడు పాఠశాలలో..



వేంసూరులోని అడసర్లపాడు పాఠశాలలో..

వేంసూరు: మండలంలోని అడసర్లపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1998-99లో పది చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమేళనం నిర్వహించారు. ఒకరినొకరు పలకరించుకొని వారి గురువులను సన్మానించారు.


కొణిజర్ల పాఠశాలలో..



కొణిజర్లలో జెడ్పీ ఉన్నత పాఠశాలలో..

కొణిజర్ల: కొణిజర్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2005-06లో పది చదివిన విద్యార్థులు.. ఆత్మీయ సమ్మేళనం కొణిజర్లలోని శ్రీరామ కల్యాణ మండపంలో నిర్వహించారు. కార్యక్రమంలో గురువులు మహ్మద్ హుస్సేన్, ఆళ్ల రవికుమార్, జి.వెంకటేశ్వరరావు, జి.కృష్ణారావు, వి.కృష్ణారావు, కె.ఉమాశంకర్‌రావు, చెన్నకేశవరెడ్డి, జె.కోటయ్య, డి.వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, పూర్వ విద్యార్థులు శివరామకృష్ణ, నాగరాజు, శైలజ, నరసింహారావు, నరసింహ, గణేష్, కృష్ణ, నరసింహారావు, శైలజ తదితరులు పాల్గొన్నారు.

గోకినేపల్లి, న్యూలక్ష్మీపురం పాఠశాలల్లో..



గోకినేపల్లిలో..

ముదిగొండ: మండలంలోని గోకినేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1993-94లో పది బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తమకు విద్యా బోధనలు చేసిన గురువులు ఇందిర, బోస్, నాగేశ్వరరావు లను ఘనంగా సన్మానించారు. అదే విధంగా న్యూలక్ష్మీపురంలో శీలం సిద్దారెడ్డి డిగ్రీ కళాశాలలో 1993-96 బ్యాచ్ విద్యార్థులు ఆత్మీ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయ్, వెంకట్రావు, రమేష్, నాగులుమీర, నరసింహారావు, ప్రసాద్, ప్రభ తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ 'ఆత్మీయ భరోసా'

వైరా: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలలో భాగంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని మున్సిపాలిటీలోని నిరుపేదలకు కూడా వర్తింపజేయాలని సీపీఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. ఆదివారం వైరాలో నిర్వహించిన స్టడీ సర్కిల్‌లో ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం పట్టణ ప్రాంత ప్రజలకు వర్తింప చేయకపోవడం వల్ల వారు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వంతో చర్చించి మున్సిపాలిటీ పరిధిలోని నిరుపేదలకు ఈ పథకం వర్తింప చేయాలని.. లేని పక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుంకర సుధాకర్, చింతనిప్పు చలపతిరావు పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ



క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న సండ్ర వెంకటవీరయ్య, తదితరులు

సత్తుపల్లి: మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ యువసేన 2025 సంవత్సర క్యాలెండర్లను మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆదివారం సత్తుపల్లి క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. అదే విధంగా రేజర్ల రోడ్డు వివాదంలో పురుగుమందు సేవించి చికిత్స పొంది కోలుకున్న కనమతరెడ్డి శ్రీనివాసరెడ్డిని పరామర్శించి, కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, కొత్తూరు ఉమామహేశ్వరరావు, శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, కూసంపూడి రామారావు, అద్దంకి అనీల్, వల్లభనేని పవన్, పర్వతనేని వేణు, అయూబ్‌పాషా, మధు, నాగు, సూరిబాబు, శ్రీనివాసరావు, శ్రీను, అంకమరాజు పాల్గొన్నారు.

'కట్టా' జీవితం ఆదర్శం

కల్లూరురూరల్: రైతాంగ, వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారానికై అహర్నిశలు శ్రమించిన మాజీ ఎమ్మెల్యే కట్టా వెంకటనర్సయ్య జీవితం నేటి తరానికి ఆదర్శమని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని పోచవరంలో ఆయన విగ్రహం వద్ద నివాళులర్పించారు. సీపీఎం నాయకులు కోటయ్య, భాస్కర్‌రావు, గాంధీ, బీఆర్ఎస్ నాయకులు రామారావు, అంజయ్య, బారిష్టర్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

ఎర్రుపాలెం: హైదరాబాద్‌లో వచ్చే నెల 7న నిర్వహించే లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ అధ్యక్షుడు కూరపాటి సునీల్‌మాదిగ అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కళాజాతా నిర్వహించారు. పెగళ్లపాడు గ్రామంలో బాబూ జగ్జీవన్‌రామ్, అంబేద్కర్ విగ్రహాలకు నివాళి అర్పించి మాట్లాడారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీల వర్గీకరణ రాష్ట్రాలకు చేసుకునే అధికారం ఉందని తీర్పు ఇచ్చినా.. సీఎం కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రత్నాకర్‌మాదిగ, లోకేష్, శ్యామ్‌ప్రసాద్ మాదిగ, సురేష్, సుధీర్, బాబురావు, రమేష్, సుధ తదితరులు పాల్గొన్నారు.

యువతకు వివేకానంద స్ఫూర్తిదాయకం



సత్తుపల్లిటౌన్: శిబిరంలో రక్తదానం చేస్తున్న స్థానికులు



వైరారూరల్: వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

భారతీయ యువతకు స్వామి వివేకానంద స్ఫూర్తిదాయకమని పలువురు వక్తలు కొనియాడారు. స్వామి వివేకానంద జయంతిని గురువారం మండలాల్లోని విద్యాలయాలు, స్వచ్ఛందసంస్థల ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలుచోట్ల వ్యాసరచన, చిత్రలేఖన, పేయింటింగ్ వంటి పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. అంతేకాక రక్తదాన శిబిరాలు కూడా ఏర్పాటు చేశారు.

– సాక్షి నెట్‌వర్క్

క్లుప్తంగా

ఆపదలో ఉన్న వారిని ఆదుకోండి



ప్రసంగిస్తున్న క్రైస్తవ పీఠాధిపతి బిషప్ ప్రకాష్

కల్లూరురూరల్: ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటే అలాంటి వారిని దేవుడు ఆదరిస్తాడని ఖమ్మం పీఠాధిపతి బిషప్ నగిలి ప్రకాష్ పేర్కొన్నారు. కల్లూరు మండలంలోని చిన్నకోరుకొండిలో లూర్దుమాత విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకలను బిషప్ ఆదివారం ప్రారంభించి మాట్లాడారు. క్రైస్తవులు సమాజంలో ఆదర్శంగా ఉండాలని సూచించారు. చిన్నకోరుకొండికి వచ్చిన బిషప్‌కు సంఘస్తులు, గ్రామస్తులు, ఉపదేశకులు స్వాగతం పలికారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

నియామకం..



నరసింహారావు

పెనుబల్లి: బీజేపీ పెనుబల్లి మండల అధ్యక్షుడిగా రెండో సారి కూడా బొర్రా నరసింహారావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం పార్టీ జిల్లా నాయకులు ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ తనను రెండో సారి నియమించడంపై పార్టీ రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు కిషన్‌రెడ్డి, గల్లా సత్యనారాయణతో పాటు సహకరించిన ఈ.వీ.రమేష్, నంబూరి రామలింగేశ్వరరావు, నాయుడు రాఘవరావు, సుదర్శన్, పడిగల మధుసూదన్‌రావు, భాస్కర్ల వీరంరాజు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

సామాన్యుల హక్కుల సాధనే ధ్యేయం

వైరా: సామాన్యుల హక్కుల సాధనే ఆమ్ ఆద్మీ పార్టీ ధ్యేయమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు స్వర్ణ సుబ్బారావు అన్నారు. ఆదివారం వైరాలో ఆయన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. అవినీతి రహిత పాలనకు ఆమ్ ఆద్మీ పార్టీ చిరునామాగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ వైరా నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుత్తా నాగేశ్వరరావు, మీడియా ఇన్‌చార్జ్ సూర్యదేవర సంగమేశ్వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన

చింతకాని: మండలంలోని అనంతసాగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు ఆదివారం సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పూర్ణయ్య, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వరరావు, శ్యాంసుందర్‌రావు, నాగార్జున్, కోటేశ్వరరావు, రవి, వీరభద్రం, అచ్చయ్య, వెంకటేశ్వర్లు, లెనిన్, ముకుందరావు తదితరులు పాల్గొన్నారు.

యోగా అప్పారావుకు వివేకానంద పురస్కారం

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లికి చెందిన శ్రీరామకృష్ణ ఉచిత యోగాసమితి ఉపాధ్యాయుడు చల్లగుళ్ల అప్పారావుకు స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ పురస్కారం లభించింది. ఈయన నాచారం హైస్కూల్‌లో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాలలో వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న వారికి హైదరాబాద్ త్యాగరాయ గానసభ వేదికగా జరిగిన కార్యక్రమంలో తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆదివారం ఈ పురస్కారాన్ని అందించింది. ఈ సందర్భంగా అప్పారావును ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, చాబర్‌ఆఫ్ కామర్స్ గౌరవ అధ్యక్షుడు చలసాని సాంబశివరావు, లయన్స్ క్లబ్, శ్రీరామకృష్ణ సేవా సమితి నిర్వాహకులు శ్రీనివాసరావు, వాసు అభినందనలు తెలిపారు.

సేవలు అభినందనీయం



కేక్ కట్ చేస్తున్న పూర్ణచంద్రారెడ్డి

ఎర్రుపాలెం: మండలంలోని బీమవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ఎరమల పూర్ణచంద్రారెడ్డి గ్రామాభివృద్ధితో పాటు పేదల అభ్యున్నతికి చేస్తున్న సేవలు అభినందనీయమని పలువురు కొనియాడారు. ఆయన పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే, పూర్ణచంద్రారెడ్డి - రాజ్యలక్ష్మి దంపతులను సత్కరించాక పలువురు మాట్లాడారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డితో పాటు చావా రామకృష్ణ, శీలం ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాస రెడ్డి, లక్ష్మణ్‌రావు, కృష్ణారావు, గోవర్ధన్‌రెడ్డి, నర్సింహారావు, రాజీవ్‌గాంధీ, వీరయ్య, శ్రీనివాసరావు, సామేలు పాల్గొన్నారు.

నివాళి..

ముదిగొండ: మండలంలోని మల్లన్నపాలెంలో మాజీ సర్పంచ్ కోలేటి శ్రీనివాసరావు మృతదేహాన్ని మధిర మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, మాజీ జెడ్పీచైర్మన్ కమల్‌రాజ్ ఆదివారం సందర్శించి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లక్ష్మారెడ్డి, వెంకట్‌గౌడ్, హరిప్రసాద్, ప్రసాద్, సీతారాములు, శిల్వరాజు, మల్లయ్య, వీరస్వామి, పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.